# జోరందుకున్న ఎన్నికల ప్రచారం



బాన్సువాడలో బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తున్న మైనార్టీ నాయకుడు మహ్మద్ ఎజాస్



బీర్కూర్ మండలంలోని కిష్టాపూర్‌లో..



నస్రుల్లాబాద్‌లో..



ఇబ్రహీంపేట్‌లో..



తుజాల్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్, నాయకులు



అంచనూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, అక్టోబర్ 29 : జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా నాయకులు, కార్యకర్తలు ఆదివారం ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ హయాంలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందాయని, బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. ఇంటింటికీ తిరిగి చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. బాన్సువాడలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి జోరుగా ప్రచారం చేస్తున్నారు. బాన్సువాడలో చేపట్టిన వెయ్యి డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మ్యానిఫెస్టోతోపాటు, చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ చైర్మన్ గంగాధర్, మహ్మద్ ఎజాస్, నార్ల ఉదయ్ గుప్తా, కృష్ణారెడ్డి, ప్రసాద్, సుదర్శన్ గౌడ్, శివ తదితరులు ఉన్నారు. బీర్కూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఎంపీటీసీ సందీప్ పటేల్, ఎంపీపీ రఘు, బీఆర్ఎస్ పార్టీ బీర్కూర్ అధ్యక్షుడు రాజు, సాయిలు, బాబురావు, శ్రీనివాస్ పటేల్, కృష్ణారెడ్డి, గంగారాం హరీశ్, మన్నన్, మండల యువజన విభాగం అధ్యక్షుడు శశికాంత్ తదితరులు ఉన్నారు. నస్రుల్లాబాద్‌తోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో నాయకులు జోరుగా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ నస్రుల్లాబాద్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంది మల్లేశ్, నాయకులు ఖలీల్, మైశాగౌడ్, సాయిలు, సాయి, భూమయ్య, అంబం సాయిలు తదితరులు ఉన్నారు. బీబీపేట్‌తోపాటు అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తుజాల్‌పూర్‌లో జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు వెంకట్‌గౌడ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రాసేనారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. దోమకొండతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంద్ర మదుసూధన్‌రావు, జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, ఎంపీపీ శారద, భిక్కనూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శేఖర్, సర్పంచ్ అంజలి, ఉప సర్పంచ్ శ్రీకాంత్, సొసైటీ చైర్మన్ నాగరాజ్‌రెడ్డి, ఎంపీటీసీలు రమేశ్, శంకర్, రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ శంకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు నర్సింహులు యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ సిద్ధరాంలు, విండో వైస్ చైర్మన్ వాసు యాదవ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు బాల్ చంద్రం, వీడీసీ అధ్యక్షుడు శివలింగం, బీఆర్ఎస్ నాయకులు జంగంరాజు, నర్సింహు లు, సలీం, నవీన్, రవి, రవీందర్‌రెడ్డి, బాలకృష్ణాగౌడ్, రమేశ్, రాజు, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. బాన్సువాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. హన్మాజీపేట్‌లో డీసీసీబీ డైరెక్టర్ సంగ్రాం నాయక్ కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, రాజిరెడ్డి, మల్లారెడ్డి, జిన్న రఘురామయ్య, శ్రావణి, సాయిలు యాదవ్, శ్రీనివాసరెడ్డి, కొండ శ్రీశైలం, భీంసింగ్, శ్రీనివాసరెడ్డి, దేవేందర్‌రెడ్డి, కొండ సాయిలు, పండరి, రాజేశ్వర్ గౌడ్, దేవేందర్‌రెడ్డి, గోపన్‌పల్లి సాయి లు, జలీల్, హైమద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కామారెడ్డిలోని 33 వార్డులో బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసిఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జోరుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. రాజంపేట మండలం బస్వన్నపల్లిలో ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సైనికుడిలా పని చేసి జాజాల సురేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కార్యదర్శి గడ్డం బాల్‌రాజు రెడ్డి, గ్రామ అధ్యక్షుడు బానాల గంగారెడ్డి, నాయకులు, సిద్ధిరాములు, రాజిరెడ్డి, రాజు, రాములు, కిరణ్ రెడ్డి, సాయిరెడ్డి పాల్గొన్నారు. కామారెడ్డి మండలంలోని రాఘవపూర్‌లో, మాచారెడ్డి మండలం గజ్యానాయక్‌తండాలో సర్పంచ్ హంజీ నాయక్, శ్రీధర్‌రావు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం చేశారు.



జంగంపల్లి లో ..



బస్వన్నపల్లిలో..



కామారెడ్డిలో..

## ఆర్థికసాయం అందజేత

భిక్కనూరు, అక్టోబర్ 29 : మండలంలోని తిప్పాపూర్‌కు చెందిన ఇద్దరు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ ఆదివారం గ్రామానికి చెందిన చాకలి పోచయ్య, కాశిగల్ల రామయ్య కుటుంబ సభ్యులకు రూ.15 వేల ఆర్థిక సహాయన్ని బీఆర్ఎస్ నాయకుల ద్వారా అందజేశారు. సర్పంచ్ స్వామి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, విండో చైర్మన్ వెంకట్ రెడ్డి, వీడీసీ చైర్మన్ నాగరాజు, విండో మాజీ చైర్మన్ నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## దోమకొండలో నవంబర్ 1న మంత్రి కేటీఆర్ సభ



దోమకొండలో కేటీఆర్ సభ కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

దోమకొండ, అక్టోబర్ 29 : నవంబర్ ఒకటిన మంత్రి కేటీఆర్ పర్యటనలో భాగంగా దోమకొండలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల నాయకులు తెలిపారు. బుధవారం జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించే సభ కోసం పార్టీ నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. ఏర్పాటు చేసే ప్రాంగణాన్ని బీఆర్ఎస్ మండల నాయకులు ఆదివారం పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంద్ర మధుసూధన్‌రావు, జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, ఎంపీపీ శారదానాగరాజు, భిక్కనూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుంచాల శేఖర్, సర్పంచ్ అంజలీశ్రీనివాస్, సొసైటీ చైర్మన్ నాగరాజ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలిన బీఆర్ఎస్వీ నాయకులు

బాన్సువాడ, అక్టోబర్ 29 : మంత్రి కేటీఆర్ హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ నాయకుల సమావేశానికి బాన్సువాడ నియోజక వర్గం నుంచి ఆదివారం తెలంగాణ భవన్‌కు తరలివెళ్లారు. బీఆర్ఎస్వీ అధ్యక్షుడు మైలారం శంకర్, ప్రధాన కార్యదర్శి అనిల్, ఉపాధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు గాంధీ, గంగాధర్, ప్రసాద్, రమేశ్, మహేందర్ తదితరులు ఉన్నారు.



బాన్సువాడ నుంచి బయల్దేరిన బీఆర్ఎస్వీ నాయకులు